
# संवेदनाओं के झरते मोती





## पुस्तक के सहयोगी रचनाकार







YouTube


GOOD NEWS

First time in INDIA

क्या आप पुस्तक लेखन करना चाहते हैं ?
क्या आप अपनी पुस्तक प्रकाशित कराना चाहते हैं ?
क्या आप पुस्तक लेखन को अपना पेशा बनाना चाहते हैं ?
क्या आप पुस्तक लेखन को अपनी पहचान बनाना चाहते हैं ?

- - -

पुस्तक लेखन से लेकर पुस्तक वितरण तक की

समस्त जानकारी आपको उपलब्ध कराई जाएगी

YouTube

- - -

Consulting fee 500.00

कलम उठाने से लेकर पुरस्कार पाने तक का सफर तय करें हमारी प्रोफेशनल - तर्जुमिकार टीम के साथ

गीता प्रकाशन के साझा संकलन में प्रकाशित करवाएँ-
अपनी लेखनी को... कविता, कहानी या साहित्यिक लेख
हमारे मंच के माध्यम से बिखेरें विश्व में अपनी कलम का जादू
जल्द आ रही है पुस्तक ...

(Hindi/English/Telugu)

ज्योत... अक्षरों की

| कविता | कहानी | लेख |
|---|---|---|
| 500.00 | ~~1500.00~~ 1100.00 | ~~3000.00~~ 1500.00 |

आपको मिलेगी

2 पुस्तकें , Blogpage,
66+ Countries KINDLE Book

आप अपनी लिखे लेख को हमें
98492 50784 या
geetaprakashan7@gmail.com
पर शीघ्र भेजें।

विषय की कोई सीमा नहीं।

YouTube

Gpay, Phonepay, Paytm 9849250784

कविता कम से कम 10 पंक्ति या अधिकतम 20 पंक्ति की होनी चाहिए
कहानी कम से कम 1 पृष्ठ या अधिकतम 2 पृष्ठों की होनी चाहिए।



# गीता प्रकाशन

बुक्सवाला

हैदराबाद - लखनऊ दिल्ली

978-93-49138-07-0

249/-

# संवेदनाओं

## के झरते मोती


संपादिका

**श्रीमती अरूणा अग्रवाल**

सह - संपादन

टी. वेंकटेशम

डॉ. राठोड राजकुमार टी

अनिता भणावत

जतिंद्र कौर

अरुण कुमार साहू

पी. यादव 'ओज'

संजय कुमार पांडे



| | | |
|---|---|---|
| प्रथम संस्करण | : | Feb, 2025 |
| सामग्री कॉपीराइट | : | संबंधित रचना के रचनाकार स्वयं |
| ISBN | : | 978-93-49138-07-0 |

**गीता प्रकाशन**

बुक्सवाला

4-2-771, रामकोट चौरस्ता, हैदराबाद 500001

सेल : 98492 50784, geetaprakashan7@gmail.com

## लेख / ARTICLE


Mrs. Aruna Agrawal - *Our Duties* ... 7

टी. वेंकटेशम - *''किन्नर'' के जीवन में उत्पन्न सम्यस्याएँ* ... 8

गीतिका सक्सेना - *किन्नर – वेदों से अब तक* ... 17

दिनेश कमलेकर 'विनीत' - *संवेदना बची ही कहाँ है ?* ... 21

यासमीन - *शिक्षक के रूप में हमारी भूमिका* ... 22

Dr. S. Satyanarayana ... 23
- కామ్రేడ్ వెంపటాపు సత్యం గిరిజనోద్యమ గేయాలు - పరిశీలన

వి. ఏ. సత్యనారాయణ - ప్రాచీన సాహిత్యంలో వ్యక్తిత్వ వికాస అంశాలు ... 31


## कविता / Poems / కవిత


श्रीमती अरुणा अग्रवाल ... 36

डॉ. राठोड राजकुमार टी ... 37

अनिता भणावत ... 38

जतिंद्र कौर ... 40

अरुण कुमार साहू ... 41

पी. यादव 'ओज' ... 43

संजय कुमार पांडे ... 45

फ़रज़ाना ... 48

ओम प्रकाश गुप्ता ... 50

सुषमा खजूरिया ... 53

दिनेश कमलेकर 'विनीत' ... 54

डॉ. जय प्रकाश प्रजापति ... 55

सुषमा श्रेष्ठा ... 58

डॉ श्रीपूनम जोधपुरी ... 59

संगीता अग्रवाल ... 60

अच्युत उमर्जी ... 61

मधु बावलकर ... 62

समीउल्लाह खान ... 63

सुनीता ठाकुर ... 66

एन. ज्योतिर्मयी ... 67

जी. विजयमेरी ... 68

मंजित कुमार मानो ... 69

श्रीमती अमला देवी ... 70

डॉ० मनोज कुमार द्विवेदी ... 71

अशोक चाढक ... 72

श्रीमती नीलिमा डेहरिया ... 73

शगुफ्ता रहमान सोना ... 74

श्रीमती श्वेता नवरंगे ... 75

प्रतिभा सुधीर त्रिपाठी ... 77

यासमीन ... 78

प्रीति रानी तिवारी ... 79

शिवकुमार अंगारे ... 80

हिमकल्याणी सिन्हा ... 81

भागवत प्रसाद बानी ... 82

सुनीता चिरंजीव लहरे ... 83

श्रीमती मुनमुन सिन्हा ... 84

विमला रानी गंगबेर ... 85

श्रीमती गायत्री साहू ... 86

पुष्पलता साहू ... 87

विकास त्यागी ... 88



# ప్రాచీన సాహిత్యంలో వ్యక్తిత్వ వికాస అంశాలు

"హితేన సహితం సాహిత్యం" హితాన్ని చేకూర్చేది, హితాన్ని కలిగించేది సాహిత్యం. ఈ సాహిత్యంను ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యం అనే రెండు విభాగాలుగా విభజించారు. విభాగం అన్నది మన సౌలభ్యం గురించే కాని సార్వకాలికమూ, సార్వజనీనము అయిన సాహిత్యపు విలువలు ఏ సాహిత్య విభాగంలోనైనా ఎప్పుడూ ఉండేవే. "విశ్వశ్రేయః కావ్యమ్" అని నన్నయ చెప్పినా, "ఆంధ్రావళి మోదం బొందునట్లు" రచిస్తానని తిక్కన పేర్కొన్నా సాహిత్య ప్రయోజనం సమాజ పరంగానే కవులు కాంక్షించారన్న విషయాన్ని స్పష్టం చేస్తుంది.

"కాలము బట్టి దేశమునుగాంచి ప్రభుత్వము నెంచి దేశభా
షాలలితాంగి మారుటది సత్కవి సమ్మతమౌట...."

అని తిరుపతి వేంకట కవులు తమ "పాణిగృహీత" కావ్యంలో - పేర్కొన్నట్లు కాలాన్ని బట్టి, దేశాన్ని బట్టి, రాజకీయ పరిస్థితులను బట్టి సాహిత్యం మారడం అందరూ ఒప్పుకొనే విషయమే. ఈ విధంగానే ప్రాచీన సాహిత్యంలోని పద్యాలు ఆధునిక సాహిత్యంలో గేయాలు వచనకవితలుగా, గ్రాంథికము శిష్ట వ్యావహారకంగా మార్పు చెందింది.

ప్రస్తుత ఆధునిక యుగములోను, సాహిత్యంలోను "వ్యక్తిత్వ వికాసం" అనేది బాగా ప్రాచుర్యంలోనికి వచ్చిన విషయం. ఆంగ్లంలోని "పర్సనాలిటీ డెవలప్మెంట్" ను తెలుగులో మనం "వ్యక్తిత్వ వికాసం" గా పేర్కొంటున్నాము. అభ్యుదయ, ఆధునిక భావాలు అన్నీ ఆధునిక సాహిత్యంలోనే ఉన్నాయని, ప్రాచీన సాహిత్యంలో అలాంటివేవీ లేవనీ అనుకుంటూ ఉంటారు. అది పొరపాటనీ, ప్రాచీనమైనా ఆధునికమైనా సాహిత్య మౌలిక విలువలు ఎప్పుడూ ఉండేవేనని,వ్యక్తిత్వ వికాస భావనలు కూడా అటువంటివేనని తెలియజేయడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశ్యం.

గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డిగ్రీ ద్వితీయ సంవత్సరం తెలుగు వాచకంలో "వ్యక్తిత్వ వికాసం" అనే పాఠం ఉండేది . దీనిని ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డిగారు రచించారు. వారు దీనిలో పేర్కొన్నట్లు వ్యక్తి, వ్యక్తిత్వం, వ్యక్తిత్వ వికాసం అన్నవి మూడు విషయాలు. పుట్టిన ప్రతి మనిషీ ఒక వ్యక్తి. అలా పుట్టిన వ్యక్తి సహజంగానూ, సామాజికంగానూ సంక్రమించుకున్న స్వభావాన్ని "వ్యక్తిత్వంగా" పేర్కొన్నారు. ఈ వ్యక్తిత్వం పరిపక్వం చెందుతూ నిన్నటి కన్నా నేడు, నేటి కన్నా రేపు మారుతూ పెరుగుతూ గొప్ప వ్యక్తిగా రూపాంతరం చెందడాన్ని వ్యక్తిత్వ వికాసంగా పేర్కొంటూ, వ్యక్తిత్వ వికాసానికి ఉండవలసిన అంశాలను వివరించారు. వాటిలో కొన్నిటిని పరిశీలిద్దాం.

ప్రాచీనసాహిత్యంలో వ్యక్తిత్వ వికాస పరంగా ఆధునికులు పేర్కొనే అన్ని అంశాలూ రాసిపోసినట్లు ఒక్కచోట కనిపించకపోవచ్చు. "సత్యం" యొక్క ప్రాధాన్యతను చెప్పడానికి హరిశ్చంద్రుడు, ధర్మం యొక్క ప్రాధాన్యతను - ఉత్తమ మానవుని నడవడిని చెప్పడానికి రాముడు, త్యాగం యొక్క గొప్పదనాన్ని వివరించాడానికి శిభి, బలి చక్రవర్తులూ మనకు కనిపిస్తారు. ప్రతి కథలోనూ పైన పేర్కొన్న విషయాలు ప్రధానంగానూ, మిగిలిన విషయాలు అనుషంగికంగానూ కనిపిస్తాయి. ఆధునికులు అలాంటి విషయాలన్నింటిని గుదిగుచ్చి వ్యక్తిత్వ వికాస అంశాలుగా పేర్కొంటున్నారు. ఆ అంశాలను మనం పరిశీలించినప్పుడు ముఖ్యంగా సమాజంలో బ్రతకడం, సవాళ్ళను ఎదుర్కోవడం నిర్భయత్వం, నిస్సంకోచం, పశ్చాత్తాపం, తార్కికత, హక్కులు - బాధ్యతలు, నిబద్ధత, శ్రమతత్వం, తక్కువ తీసుకో ఎక్కువ ఇవ్వు. సమయపాలన, మర్యాదకర భాష, వ్యసనాలకు దూరంగా ఉండడం, పరస్పర సహకారం వంటి అంశాలు వ్యక్తిత్వ వికాసానికి ఉండవలసిన అంశాలుగా నిర్ధారించారు. ఈ అంశాలు అన్నీ ప్రాచీన సాహిత్యంలోనూ ఉన్నాయి. కాబట్టి ఈ అన్ని విషయాలను ఏదో ఒక ఘట్టాన్ని పట్టుకొని నిరూపించడం కంటే ఇవి ఇతిహాసాలు, శతకాలు, వంటి వాటిలో ఎలా అంతర్లీనంగా ఉన్నాయో చర్చించడం ఈ వ్యాస ముఖ్యఉద్దేశ్యం.

వ్యక్తిత్వ వికాసంలో మొదటి మెట్టు సమాజంలో బ్రతకడం. ఆధునిక యుగంలో తల్లిదండ్రులు ఉద్యోగులవడం, ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం వల్ల పిల్లలకు సమాజంలో బ్రతకడం తెలియడం లేదు. వారికి తెలిసిన మానవ సంబంధ పదాలు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ ఇవి మాత్రమే వారికి తెలిసిన పదాలు.కాబట్టి పిన్ని, చిన్నాన్న, మావయ్య, అత్తయ్య, పెద్దమ్మ పెదనాన్నలు వారి

తోటి అనుబంధాలు వారికి తెలియవు. కుటుంబ బంధాలు, సమాజ బంధాలు తెలియక సమాజంలో మెలగలేకపోతున్నారు. కాబట్టి వ్యక్తులకు సమాజంలో బ్రతకడం పెక్కుమంది వ్యక్తులతో కలిసి తాను జీవిస్తూ ఇతరుల మనస్తత్వాలతో సర్దుకుంటూ సామరస్యంగా బ్రతకడం వ్యక్తిత్వ వికాసంలో ప్రధానంగా చెబుతున్నారు. ఈ విషయాన్ని 13వ శతాబ్దంలోనే బద్దెన తన ''సుమతీశతకం'' లో

''ఎప్పటికెయ్యది ప్రస్తుత
మప్పటికా మాటలాడి యన్యుల మనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుకుతిరుగువాడు ధన్యుడు సుమతీ !''

అని పేర్కొన్న విషయాన్ని మనం గమనించాలి.

ఇక్కడ ఇతరుల మనసుల్ని నొప్పించకుండడం, తాను నొచ్చుకోకుండడం మాత్రమే ప్రధానం. తప్పించుకు తిరగడం కాదు,మెప్పించుకు తిరగడం ప్రధానం అని గమనించాలి.

జీవితం నిరంతర పోరాటం. పోరాటం అంటే రకరకాల సవాళ్ళను ఎదుర్కోవడమే. ఇలా సవాళ్ళను ఎదుర్కొంటూ కార్యసాధన చేయాలి. ఈ విషయాన్ని భర్తృహరి సంస్కృతంలో తన సుభాషితాలలో పేర్కొన్న దానిని ఏనుగు లక్ష్మణ కవి తెలుగులో

''ఒకచోనేలను బవ్వళించు, నొకచో నొప్పారుపూ సెజ్జపై.
నొకచో శాకము లారగించు, నొకచో నుత్కృష్టశాల్యోదనం
బొకచో బొంత ధరించు, నొక్కొకతరి న్ యోగ్యాంబరశ్రేణి లె
క్కకు రానీయండు కార్యసాధకుండు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్''

అని పేర్కొన్నాడు .

కార్యసాధకుడు కార్యాన్ని సాధించే క్రమములో ఒక చోట నేల పై నిద్రిస్తాడు. మరొకప్పుడు మెత్తని పూలపాన్పు పై నిద్రిస్తాడు. ఒకప్పుడు కాయగూరలను ఆహారంగా గ్రహిస్తాడు. మరొకప్పుడు చక్కని శాలిధాన్యపు ఆహారాన్ని గ్రహిస్తాడు. ఒకచోట బొంత గుడ్డను ధరిస్తాడు. మరొకచోట మంచి పీతాంబరాలను ధరిస్తాడు,కష్టసుఖాలను పట్టించుకోకుండా తను తలపెట్టిన కార్యాన్నే లక్ష్యముగా చేసుకుంటాడు అని పేర్కొన్నారు.

ఏ పనీ చేయకుండా ఉండడం చేపట్టిన కార్యక్రమాన్ని మధ్యలో వదిలి పెట్టడం సరయిన వ్యక్తిత్వంగా పేర్కొన బడదు. ఆశావాదంతో జీవించడం, అనుకూల

ఆలోచన కలిగియుండ డం సరైన వ్యక్తిత్వం. దీనినే సుభాషితాలలో లక్ష్మణ కవి

"ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాససంత్రస్తులై,
యారంభించి పరిత్యజింతు రురువిఘ్నాయత్తులై మధ్యముల్,
ధీరుల్ విఘ్నునిహన్యమాను లగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జిగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్."

అని పేర్కొన్నాడు.

అధములైనవారు విఘ్నాలు వస్తాయన్న భయంలో అసలు పనులనే ప్రారంభించరు. మధ్యములు పనులు ప్రారంభించి విఘ్నాలు రాగానే వాటిని వదలి పెడతారు. దీరులైన వారు మాత్రం ఎన్ని విఘ్నాలు కలిగినా ప్రజ్ఞానిధులు కనుక ధైర్యంతో ఉత్సాహాన్ని పెంపొందించుకొని ప్రారంభించిన పనులను వదలిపెట్టరు.

సమాజం నుంచి మనం తక్కువ తీసుకొని సమాజానికి ఎక్కువ ఇవ్వడం ఉత్తమ వ్యక్తిత్వ లక్షణం. సమాజ హితం కోసం

"తరువు లతిరసఫలభార గురుత గాంచు
నింగి వ్రేలుచు నమృత మొసంగు మేఘు
డుద్ధతులు గారు బుధులు సమృద్ధిచేత
జగతి నుపకర్తలకు నిది సహజగుణము"

అని సుభాషితాలలోనే పేర్కొన్నారు.

వృక్షాలు ఫలాల భారంతో క్రిందికి వంగి ఉంటాయి. నీళ్లతో నిండిన మేఘాలు బరువుచే క్రిందుగా వ్రేలాడుతూ ఉంటాయి.సంపదలు కలిగి ఉన్నా గొప్పవాళ్ళు గర్వం వహించరు. ఇది పరోపకారపరాయణుల స్వభావం. ఈ నమ్రత, క్రిందుగా ఉండడం, గర్వం లేకుండడం - అనేవి పరోపకారులకు సహజగుణాలు..

వ్యసనాలకు దూరంగా ఉండడం, మంచి వ్యక్తిత్వం అనిపించుకుంటుంది. రాక్షస రాజ్యానికి గురువు, అయిన శుక్రాచార్యుడు వ్యసనపరుడు కావడం చేత మృత సంజీవనీ విద్యను దేవగురువు కుమారుడైన కచునకు చెప్పవలసి వచ్చింది. శుక్రాచార్యుడు మహాజ్ఞాని కాబట్టి సురాపాన దోషాన్ని గ్రహించి.

మొదలి పెక్కు జన్మము బుణ్యకర్మముల్
పరగ బెక్కుసేసిపడయబడిన
యట్టి యెరుక జనుల కాక్షణ మాత్రన
చెఱుచు మధ్యసేవ సేయ నగునె ? అన్నాడు.

(నన్నయ ఆంధ్ర మహాభారతం ఆదిపర్వం)

అనేక జన్మలలో చేసుకున్న ఎన్నోపుణ్యకార్యాల ఫలితంగా జ్ఞానాన్ని పొందుతాము. అంతటి జ్ఞానం కూడా మధ్యపానంవల్ల ఒక్క క్షణంలో నశించిపోతుందని చెప్పి "నేటి నుంచి ప్రజలు ఎవరైనా మద్యం సేవిస్తే పాపాన్ని పొంది పతనమైపోతారు !" అని శపించి, "సురాపానం మహాపాతకం" అని ప్రకటించాడు. ఆ మాటలు మనందరం గుర్తుంచుకొంటే మంచి వ్యక్తిత్వం గల వాళ్ళం అవుతాం.

నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందంటారు. మర్యాదకర భాష ఉంటే ఇక మనిషికి ఏవీ ఉండనక్కరలేదు. ఆ విషయాన్ని సుభాషితాలలో

భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగదతారహారముల్
భూషితకేశపాశమృదుపుష్పసుగంధజలాభిషేకముల్
భూషలుగావు, పూరుషుని భూషితుజేయు బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము, భూషణముల్ నశియించు నన్నియున్

బంగారపు భుజకీర్తులు, ముత్యాలహారములు, చక్కగా అలంకరింపబడిన కొప్పు, మృదువైన పుష్పాలు, సుగంధపునీటితో స్నానం - వీటిలో ఏ ఒక్కటీ మానవునికి నిజమైన అలంకారాలు కావు. పవిత్రమైన వాక్కు మాత్రమే మానవుని అలంకరించునది. వాక్కు మానవులకు చక్కని అలంకారం. ఇతర అలంకారాలన్నీ కూడా తాత్కాలికాలే. అని అంటాడు . ఇలా ఎన్నో .....

ప్రస్తుత వ్యక్తిత్వ వికాసంలోని అంశాలు ప్రాచీన సాహిత్యంలోనూ ఉన్నాయన్న విషయాన్ని ఈ వ్యాసంలో సంక్షిప్తంగా వివరించడం జరిగింది.

**వి. ఏ. సత్యనారాయణ**
ఆంధ్రోపన్యాసకులు
శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
ఎలమంచిలి
92472 31382